క్లుప్తంగా

డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ



జనగామ రూరల్: రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల అసోసియేషన్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో గురువారం కలెక్టర్ రిజ్వాన్ బాషా చేతుల మీదుగా నూతన సంవత్సర డైరీ, క్యాలెండర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి పి.హరిబాబు, కె.జగదీశ్వరాచారి, లక్ష్మీనారాయణ, నరసింహారెడ్డి, ఆజం అలీ, సిద్ది మల్లయ్య, భిక్షపతి, ప్రసాద్, జ్ఞానేశ్వర్ పాల్గొన్నారు.

ఎన్నిక



శ్రీనివాస్, సూర్యప్రకాశ్

పాలకుర్తి టౌన్: పాకులర్తి మండల డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడిగా చిదురాల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా దేవగిరి సూర్యప్రకాశ్ గురువారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు ఇప్పరామ్‌రెడ్డి, ఎండీ షరీఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల్లో మండల ఉపాధ్యక్షులుగా పి.శోభారాణి, పి.కమలాకర్‌రెడ్డి, ఎస్.విజయేందర్, కార్యదర్శులుగా ఎం శ్రీనివాస్, యు.అశోక్, జి.ప్రయణ్, జిల్లా కౌన్సిల్ సభ్యులుగా ఎండీ షరీఫ్, సీహెచ్ వెంకటాచారి, ఆడిట్ కమిటీ కన్వీనర్‌గా ఇ.యాకయ్య, ఆడిట్ సభ్యులుగా ఎస్.శ్రీనివాస్ మెహరున్నిసాబేగం ఎన్నికయ్యారు.

చట్టవిరుద్ధంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు

దేవరుప్పుల: శాంతిభద్రతల పరిరక్షణ దిశలో నిత్యం రహదారుల్లో ప్రాణనష్టం వాటిల్లకుండా చేపట్టే పోలీసు చర్యలకు విరుద్ధంగా ఎవరు వ్యవహరించినా చట్టపరంగా కఠిన చర్యలు అనివార్యమని ఎస్సై ఊర సృజన్‌కుమార్ హెచ్చరించారు. గురువారం సాయంత్రం జనగామ–సూర్యాపేట రహదారిలోని సింగరాజుపల్లి టోల్‌గేట్ వద్ద వాహనాలను తనిఖీ చేస్తుండగా త్రిబుల్ రైడింగ్‌తో వెళ్లే వాహనదారుడిని ఆపే క్రమంలో పోలీసు సిబ్బందితో దురుసుగా ప్రవర్తించారు. ఎట్టకేలకు వాహనం ఆపి తనిఖీ చేశారు. రఘునాథపల్లి మండలం కంచనపల్లికి చెందిన గొంగళ్ళ కృష్ణ, సింగరాజుపల్లికి చెందిన మేడ మధు, మేడ నగేష్ మద్యం తాగి త్రిబుల్‌రైడ్ విషయమై ఆరా తీయగా అట్టి ముగ్గురు వ్యక్తులు పోలీసు సిబ్బందితో దురుసుగా ప్రవర్తించడంతో వారిపై కేసు నమోదు చేసి సదరు వాహనం సీజ్ చేసనట్టు పేర్కొన్నారు.

సమరయోధురాలు మారమ్మ మృతి



మారమ్మ(ఫైల్)

దేవరుప్పుల : తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట పురిటిగడ్డ కడవెండికి చెందిన స్వాతంత్ర్య సమర యోధురాలు పాముకుంట్ల మారమ్మ(90) గురువారం మృతి చెందారు. ఆమె భౌతికకాయంపై బీఆర్‌ఎస్ నాయకురాలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ గ్రామ అధ్యక్షుడు తాటిపెల్లి మహేష్, మాజీ ఎంపీటీసీ దుబ్బాక కవిత రత్నాకర్‌రెడి, పెద్ది రవీందర్, ఎరువ రఫెల్ రెడ్డి, సాయిలు, కాశబోయిన నగేష్, లక్ష్మీనారాయణ, సీపీఐ మండల కార్యదర్శి జీడి ఎల్లయ్య, సీఐటీయూ(జీపీ) జిల్లా అధ్యక్షుడు బత్తిని వెంకన్న, గౌడ సంఘం మండల నాయకులు పెద్ది శ్రీనివాస్ పాల్గొన్నారు.

మోకు జారి గీత కార్మికుడి మృతి



మహేందర్‌గౌడ్ (ఫైల్)

రఘునాథపల్లి: తాటిచెట్టు ఎక్కి కల్లుగీస్తున్న ఓ గీత కార్మికుడు ప్రమాదవశాత్తు మోకు జారి కింద పడి మృతి చెందిన సంఘటన మండల కేంద్రంలో గురువారం చోటు చేసుకుంది. మండల కేంద్రానికి చెందిన గీత కార్మికుడు మల్కాపురం మహేందర్ గౌడ్ (42) రోజు వారీగా తాటిచెట్టు ఎక్కి కల్లు గీస్తుండగా మోకు జారి కిందపడ్డాడు. దీంతో తీవ్ర గాయాలైన మహేందర్‌గౌడ్‌ను సహచర గీత కార్మికులు గుర్తించి ఆసుపత్రికి తరలించేందుకు యత్నిస్తుండగా మరణించాడు. మృతుడికి భార్య సంధ్య, ఇద్దరు కుమారులు సాయిచరణ్, సాత్విక్ ఉన్నారు. ఎస్సై దూదిమెట్ల నరేష్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. కాగా మృతి చెందిన గీత కార్మికుడి కుటుంబానికి ప్రభుత్వం వెంటనే రూ 10 లక్షల ఎక్స్‌గ్రేషియా అందజేయాలని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి బూడిద గోపి తదితరులు డిమాండ్ చేశారు.

నేడు విద్యుత్‌కు అంతరాయం

నర్మెట: మండలంలోని గండిరామారం, డీసీ తండాలలో నేడు(శుక్రవారం) ఉదయం 9 నుంచి 1గంట వరకు త్రీ ఫేజ్, సింగల్ ఫేజ్ విద్యుత్ సరఫరా నిలిపివేయ బడుతుందని ఏఈ సుధాకర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అబ్దుల్‌నాగారం సబ్‌స్టేషన్ పరిధిలో మరమ్మతుల కారణంగా సరఫరాలో అంతరాయం కలుగుతున్నందున ప్రజలు సహకరించాలని ఆయన ఈసందర్భంగా కోరారు.

రోడ్డు భద్రత.. సామాజిక బాధ్యత

● సీఐ ఎడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి

చిల్పూరు: ప్రస్తుతం రోడ్లపై వాహనాలు విపరీతంగా పెరిగిపోతున్నాయి కావున రోడ్డు భద్రతను ప్రతీ ఒక్కరు సామాజిక బాధ్యతగా తీసుకోవాలని జనగామ రూరల్ సీఐ ఎడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా చిన్నపెండ్యాలలో గురువారం స్థానిక ఎస్సై సిరిపురం నవీన్ కుమార్ ఆధ్వర్యంలో వాహనదారులు, విద్యార్థులతో కలిసి అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం గుడిమల్ల సంపత్‌కుమార్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో సీఐ మాట్లాడారు. వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలన్నారు. గంజాయి, సైబర్ క్రైమ్ నేరాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏఎస్సై జయకుమార్, సిబ్బంది వీరన్న, మేకల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



చిల్పూరు: అవగాహన ర్యాలీలో సీఐ శ్రీనివాస్‌రెడ్డి



కొడకండ్లలో..

హెల్మెట్‌ను తప్పక ధరించాలి

కొడకండ్ల: ద్విచక్ర వాహన చోదకులు హెల్మెట్‌ను తప్పక ధరించాలని, హెల్మెట్ ధరించకపోవడం వలన అనేక అనర్థాలు చోటు చేసుకునే అవకాశం ఉందని ఎస్సై చింత రాజు అన్నారు. గురువారం రోడ్ సేఫ్టీ మాసోత్సవాల్లో భాగంగా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పోలీసులు అవగాహన కల్పించారు. బస్టాండ్ సెంటర్‌లో హెల్మెట్ ధరించని వాహన దారులకు ఎస్సై కౌన్సిలింగ్ నిర్వహించి హెల్మెట్ ప్రాముఖ్యతను వివరించారు. ఏఎస్సై కత్తి రమేష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

లింగాలఘణపురం: మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో ఎస్సై శ్రావణ్‌కుమార్ రోడ్డు భద్రతా వారోత్సవాల సందర్భంగా విద్యార్థులకు అవగాహన కల్పించారు. రోడ్లపై వాహనాలు నడిచేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు.

సీసీ రోడ్లకు రూ 1.25 కోట్లు మంజూరు

● గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ రాంబాబు



మాట్లాడుతున్న రాంబాబు

రఘునాథపల్లి: మండలంలోని పలు గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి జాతీయ ఉపాధిహామీ పథకం ద్వారా రూ 1.25 కోట్లు మంజూరు చేసినట్లు జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారుజోడు రాంబాబు అన్నారు. గురువారం మండల కేంద్రంలో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్‌చందర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు కోళ్ల రవిగౌడ్, మాజీ జెడ్పీటీసీ బొల్లం అజయ్, పార్టీ నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామాల అభ్యున్నతే ధ్యేయంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి కృషి చేస్తున్నారన్నారు. మంజూరైన సీసీ రోడ్ల వివరాలు వెల్లడించారు. అత్యధికంగా మండలంలోని కంచనపల్లి గ్రామానికి రూ.50 లక్షలు, కన్నాయిపల్లికి రూ.10 లక్షలు, కుర్చపల్లికి రూ.10 లక్షలు, కోడూర్‌కు రూ.10 లక్షలు, మండలగూడెం, దాసన్నగూడెం, రామన్నగూడెం, లక్ష్మీతండా, రామరాయనిబంగ్లాకు రూ.5 లక్షల చొప్పున సీసీ రోడ్లు మంజూరయ్యాయన్నారు. ఈ సందర్భంగా మంజూరైన ప్రొసీడింగ్ కాపీలను అయా గ్రామాల పార్టీ నాయకులకు ఆయన అందజేశారు. సమావేశంలో కాంగ్రెస్ నాయకులు నామాల బుచ్చయ్య, బక్క యాదగిరి, లోనె శ్రవణ్‌కుమార్, తోటకూరి రమేష్, గడ్డమీది కిరణ్, యాకుబ్, చెంచు రమేష్, లోనె సోమాజి, కొలిపాక మల్లేష్, జోగు గట్టయ్య, రవీదర్, అంజయ్య, లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.

హైమాస్ట్ లైట్ల ప్రారంభం



హైమాస్ట్ లైట్ల ప్రారంభోత్సవంలో నాయకులు

తరిగొప్పుల: మండలంలోని బొంతగట్టునాగారంలో ఎంపీ నిధులతో ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్లను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వగలబోయిన యాదగిరి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి సహకారంతో ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి నిధులతో తరిగొప్పుల కేంద్రంతో పాటు బొత్తలపర్రె, బొంతగట్టునాగారం, అంకుషాపూర్, సోలిపురం, పోతారం, అబ్దుల్ నాగారం, నర్సాపూర్, జాలుబాయితండాలో హైమాస్ట్ లైట్స్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎదునూరి నర్సింహులు, నాం శ్రీనివాస్, నాం బాలయ్య, బైరి శ్రీనివాస్, దోకి వెంకన్న, వీరమల్లయ్య, రవి కుమార్, ఎల్లయ్య, యాదగిరి, నవీన్, కోడం లక్ష్మి, మణెమ్మ, నాం సుమలత, సుంకరి మంజుల పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు..

జనగామ రూరల్: మండలంలోని వడ్లకొండ కురుమవాడలో సీడీఎఫ్ నిధులతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులను గురువారం కాంగ్రెస్ నాయకులు ప్రారంభించారు. మండల అధ్యక్షుడు లింగాల నర్సిరెడ్డి, గాజె అనిల్, ధర్మేందర్, రాజు ఉన్నారు.

రోడ్డు మరమ్మతు పనులు చేపట్టాలి



మాట్లాడుతున్న రాపర్తి రాజు

● సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు రాజు

స్టేషన్‌ఘన్‌పూర్: ఘన్‌పూర్–తాటికొండ బీటీ రోడ్డు మరమ్మతు పనులను త్వరితగతిన చేపట్టాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు రాపర్తి రాజు డిమాండ్ చేశారు. మండలంలోని తాటికొండ గ్రామంలో పార్టీ గ్రామ కమిటీ సమావేశాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడారు. ఘన్‌పూర్ నుంచి తాటికొండ మీదుగా మల్లన్నగండికి వెళ్లే ప్రధాన బీటీ రోడ్డు అధ్వానంగా మారి వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. సంబంధిత అధికారులు, పాలకులు తక్షణమే స్పందించి త్వరితగతిన రోడ్డు మరమ్మతు పనులు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్లు, రేషన్‌కార్డులు, పెన్షన్లు అందించాలన్నారు. పార్టీ మండల కార్యదర్శి మునిగెల రమేశ్, నాయకులు సిద్దుల సుదర్శన్, మారపాక మధు, వైట్ల భిక్షపతి, కనుకయ్య పాల్గొన్నారు.

బాల వైజ్ఞానిక ప్రదర్శనలో విద్యార్థిని ప్రతిభ



బహుమతి అందుకుంటున్న స్నిగ్ధ

దేవరుప్పుల: 52వ రాష్ట్ర స్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శనలో జూనియర్ విభాగంలో మండల కేంద్రంలోని బాలయేసు ఇంగ్లిష్ మీడియం హైస్కూల్‌కు చెందిన అలికట్టి స్నిగ్ధ రాష్ట్ర స్థాయి రెండో స్థానం కైవసం చేసుకున్నట్టు పాఠశాల కరస్పాండెంటు బ్రదర్ జేసురాజు తెలిపారు. మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్లలో ఈ నెల 7వ తేదీ నుంచి 9వ తేదీ వరకు బాల వైజ్ఞానిక (స్టేట్ సైన్స్ ఫెస్టివల్) ప్రదర్శనను నిర్వహించారు. ఇందులో 7వ తరగతి చదువుతున్న స్నిగ్ధ డిజాస్టర్ మేనేజ్‌మెంటు సబ్‌థిమ్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చి ద్వితీయ బహుమతి కైవసం చేసుకుంది. కాగా, గురువారం రాత్రి జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుథ్‌రెడ్డి,, కలెక్టర్ విజియేందిర బోయి, టీజీ సెక్రటరీ డైరెక్టర్ జి రమేష్, డీఈఓ ఎ. ప్రవీణ్‌కుమార్ చేతుల మీదుగా ప్రశంసాపత్రం, జ్ఞాపికను అందుకుంది. రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబర్చిన బాలికతోపాటు దోహదపడిన ఉపాధ్యాయులు ఎస్. మదన్‌మోహన్, మాధవిలకు పాఠశాల యాజమాన్యం అభినందనలు తెలిపారు.

కార్మెల్ కాన్వెంట్ స్కూల్ విద్యార్థి..



ఎగ్జిబిట్‌తో వర్షిత్

పాలకుర్తి టౌన్: మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్లలో జరిగిన రాష్ట్రస్థాయి బాలవైజ్ఞానిక ప్రదర్శనలో మండల కేంద్రానికి చెందిన కార్మెల్ కాన్వెంట్ హైస్కూల్‌లో 7వ తరగతి చదువుతున్న విద్యార్థి లకావత్ వర్షిత్ రాష్ట్రస్థాయిలో రెండో స్థానంలో నిలిచాడు. ఈ సందర్భంగా ప్రతిభ కనబర్చిన వర్షిత్‌ను, గైడ్ టీచర్ ఆరిఫ్‌అలీని ప్రిన్సిపాల్ లిజబెత్ అభినందించారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం



నివాళులర్పిస్తున్న జగదీశ్‌చందర్‌రెడ్డి

రఘునాథపల్లి: మండలంలోని ఇబ్రహీంపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు ఉల్లోజు సంపత్(35) అనారోగ్యంతో హనుమకొండలోని ఓ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. సమాచారం అందుకున్న కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు లింగాల జగదీశ్‌చందర్‌రెడ్డి గురువారం స్వగ్రామానికి చేరుకొని మృతదేహాన్ని సందర్శించి పూలమాలలతో నివాళులర్పించారు. రోదిస్తున్న బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ఆయన ఆర్థిక సాయం అందజేశారు. కాంగ్రెస్ జిల్లా నాయకుడు మేకల నరేందర్, మండల అధ్యక్షుడు కోళ్ల రవిగౌడ్, గ్రామశాఖ అధ్యక్షుడు పోకల శ్రీనివాస్, మాజీ సర్పంచ్‌లు కాసర్ల లక్ష్మయ్య, గ్యార అయిలయ్య, చింత నరేష్, ఎండీ యాకుబ్, మేడిపెల్లి నరేష్, ఎండీ గౌస్‌మియా, చింత యాదగిరి తదితరులు ఉన్నారు.

గ్రామస్తుల దాతృత్వం..

అందరితో కలివిడిగా ఉండే సంపత్ మృతి పట్ల గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. పేదరికానికి చెందిన సంపత్ అంత్యక్రియల నిమిత్తం గ్రామస్తులు విరాళాలు సేకరించారు. యువకులు, గ్రామపెద్దలు కలిసి జమ చేసిన డబ్బును బాధిత కుటుంబ సభ్యులకు అందజేసి దాతృత్వం చాటారు.

మహాసభలను జయప్రదం చేయండి

● సీపీఎం జిల్లా కార్యదర్శి కనకారెడ్డి



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న నాయకులు

జనగామ రూరల్: సంగారెడ్డిలో ఈనెల 25, 26, 27, 28 తేదీల్లో నిర్వహించనున్న సీపీఎం రాష్ట్ర 4వ మహాసభలను విజయవంతం చేయాలని పార్టీ జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి పిలుపునిచ్చారు. ఈ మేరకు గురువారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో మహాసభల కరపత్రాలను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. ప్రాజెక్టులను పూర్తి చేయడంలో పాలకులు విఫలమయ్యారన్నారు. రాష్ట్రంలో వామపక్ష పార్టీలు బలపడాలని, దానికి అనుగుణంగా రాష్ట్ర మహాసభల్లో చర్చించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అహల్య, జోగు ప్రకాశ్, ఉపేందర్ సుధాకర్, కనకచారి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

'స్థానిక' గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

● ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి



పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, ఝాన్సీరెడ్డి

దేవరుప్పుల: ప్రభుత్వం సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా శ్రేణులు పనిచేయాలి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ హనుమాండ్ల ఝాన్సీరెడ్డిలు పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలో పార్టీ మండల నూతన కార్యాలయాన్ని వారిద్దరు ప్రారంభించి మాట్లాడారు. పార్టీకి కార్యకర్తలే వెన్నుముక అని, అలాంటి క్యాడర్ స్థానిక సంస్థల్లో ప్రజాప్రతినిధులుగా రాణించాలన్నారు. ఈ సందర్భంగా వారిని మండల నాయకులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల అధ్యక్షుడు నల్ల శ్రీరామ్, విజయడైరీ జిల్లా అధ్యక్షుడు ధర్మారెడ్డి, జిల్లా కార్యదర్శి పాండుకృష్ణ, ఎస్సీ, ఎస్టీ, బీసీ సెల్ మండల అధ్యక్షుడు నాగరాజు, సజ్జన్, గణేష్, మహిళ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ముందస్తు సంక్రాంతి సంబురాలు



పాఠశాలలో ముగ్గులు వేస్తున్న విద్యార్థినులు

నర్మెట: మండలంలోని మాన్సింగ్‌తండా ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థినులు ముందస్తు సంక్రాంతి సంబురాలను ఘనంగా జరుపుకున్నారు. శనివారం నుంచి సెలవులు కావడంతో గురువారం పాఠశాల ప్రాంగణంలో సప్తవర్ణాల రంగవల్లులను వేసి గాలిపటాలను ఎగరవేసి సంబురాల్లో మునిగితేలారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పగిడిపల్లి దామోదర్, రావుల రామ్మోహన్ రెడ్డి, అంగన్‌వాడీ టీచర్ లక్ష్మి, విద్యార్థినులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కడియం ఫ్లెక్సీకి క్షీరాభిషేకం



స్టేషన్‌ఘన్‌పూర్: ఎమ్మెల్యే ఫ్లెక్సీకి క్షీరాభిషేకం చేస్తున్న రైతులు, నాయకులు



జలపూజలో పాల్గొన్న నాయకులు, రైతులు

స్టేషన్‌ఘన్‌పూర్: ఘన్‌పూర్ రిజర్వాయర్ ఆర్‌ఎస్ మెయిన్ కెనాల్ నుంచి నీటిని విడుదల చేయడంతో ఎల్ 2 ద్వారా మండలంలోని సముద్రాల, ఇప్పగూడెం గ్రామాలకు సాగునీరు అందడంపై హర్షం వ్యక్తం చేస్తూ రైతులు ఇప్పగూడెం 2ఎల్ కెనాల్ వద్ద ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఫ్లెక్సీకి గురువారం క్షీరాభిషేకం చేశారు. ముందుగా గోదావరి జలాలకు పూజలు చేసిన అనంతరం ఎమ్మెల్యే ఫ్లెక్సీకి పాలాభిషేకం చేపట్టారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జూలుకుంట్ల శిరీష్‌రెడ్డి మాట్లాడారు. రైతుల సాగునీటి కష్టాలను గుర్తించిన దేవాదుల సష్టికర్త, ఎమ్మెల్యే కడియం ప్రత్యేక చొరవతో పనిచేస్తూ రైతులకు సాగునీరు అందిస్తున్నారన్నారు. నాయకులు, రైతులు మంద రాజు, లింగన బోయిన శ్రీను, రాజిరెడ్డి, పల్లె రవీందర్, అనీల్, యాదగిరి, భాస్కుల కిరణ్, జితేందర్ పాల్గొన్నారు.

రిజర్వాయర్ ద్వారా చెరువులోకి నీరు విడుదల

జఫర్‌గఢ్: స్టేషన్‌ఘన్‌పూర్ రిజర్వాయర్ ద్వారా మండలంలోని తీగారం చెరువులోకి సాగు నీటిని గురువారం విడుదల చేశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్‌లు గోనె జైపాల్‌రెడ్డి, ఎల్కకంటి స్వామి ఆధ్వర్యంలో కాంగ్రెస్ గ్రామ నాయకులు, రైతులు గోదావరి జలాలకు పూజలు చేశారు. మనోహర్, స్వామి, అశోక్, సంపత్, కుమార్, ప్రభాకర్, సుధాకర్, రమేశ్, రైతులు పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులు, డీఏలు విడుదల చేయాలి

డీటీఎఫ్ మండల కన్వీనర్ భూక్య శివరాం

నర్మెట: ప్రభుత్వం వద్ద పెండింగ్‌లో ఉన్న ఉద్యోగ ఉపాధ్యాయుల బిల్లులతోపాటు ఐదు విడతల డీఏలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ మండల కన్వీనర్ భూక్య శివరాం డిమాండ్ చేశారు. డీటీఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో మండల విద్యావనరుల కేంద్రం ఆవరణలో గురువారం డీటీఎఫ్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఎంఈఓ ఎం.ఐలయ్య, సెక్టోరల్ అధికారి టి.రాజు , సంఘం నేతలతో కలిసి గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం సంవత్సరాలుగా బిల్లులను పెండింగ్‌లో ఉంచడంతో ఉపాధ్యాయులు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని, ఇటీవల సమ్మె విరమించిన కాంప్లెక్స్ రిసోర్స్ పర్సన్స్ న్యాయపరమైన డిమాండ్లను సైతం కాలయాపన చేయకుండా తక్షణమే పరిష్కరించాలని అన్నారు. ఉపాధ్యాయులు వాసుదేవ రెడ్డి, ఎం.ఆంజనేయులు, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.



నర్మెట: డీటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న అధికారులు, ఉపాధ్యాయులు



పాలకుర్తి: క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు

టీపీటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

పాలకుర్తి: టీపీటీఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో మండల విద్యావనరుల కేంద్రంలో నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఇన్‌చార్జ్ ఎంఈఓ పి.శోభరాణి, హెచ్‌ఎంలు ఆవిష్కరించారు. టీపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ఇమ్మడి అశోక్, డి.వెంకటేశ్వర్లు, పి. వెంకట్, శేషగిరిరావు, బుచ్చయ్య, శ్రీనివాస్, దయాకర్ రెడ్డి, సుల్తానా, పారిజాత, అశ్రఫ్ పాల్గొన్నారు.

దేవరుప్పుల: మండలంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యాభివృద్ధికి ఉపాధ్యాయ సంఘాలు పాటుపడాలని మండల విద్యాధికారి గుంటిపల్లి కళావతి అన్నారు. మండల కేంద్రంలోని విద్యావనరుల కేంద్రం వద్ద తెలంగాణ ప్రొగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్(టీపీటీఎఫ్) నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆమె యూనియన్ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. టీపీటీఎఫ్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం లక్ష్మణ్‌జీ, జోగు వరప్రసాద్, స్కూల్ కాంప్లెక్స్ హెచ్‌ఎం రాజేంద్రకుమార్, పీఎస్ హెచ్‌ఎం పద్మావతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

పుష్పయాగం

జఫర్‌గఢ్: ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా మండలంలోని కూనూర్ గ్రామంలో రంగనాథస్వామి ఆలయంలో ఆగమశాస్త్ర బ్రహ్మ గుంటూరు జనార్థనాచార్యుల ఆధ్వర్యంలో గురువారం పుష్పయాగం ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకుల వేద మంత్రోచ్ఛరణల మధ్య స్వామివారి ఉత్సవ విగ్రహాలను ముస్తాబు చేసి ప్రత్యేక పూజ చేశారు. భక్తులు మొక్కులు చెల్లించుకుని తీర్థప్రసాదాలను స్వీకరించారు.

ఏ పనికైనా జీపీ తీర్మానం తప్పని సరి

చిల్పూరు: గ్రామంలో ఏదైనా అభివృద్ధి కార్యక్రమాలు, నిర్మాణాలు తదితర వాటికి గ్రామ పంచాయతీ తీర్మానం తప్పనిసరని గ్రామ ప్రత్యేకాధికారి విక్రమ్ కుమార్ అన్నారు. మండలంలోని మల్కాపూర్ జీపీ ఆవరణలో పంచాయతీ కార్యదర్శి సందరగిరి నవనీత అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. సభలో ఆదాయ వ్యయాలపై చర్చించారు. అనంతరం గ్రామంలో ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ ఏర్పాటు చేస్తున్న దానిపై అనుమతుల మంజూరు, అభ్యంతరాలపై చర్చ నిర్వహించారు. మాజీ సర్పంచ్ కొంగరి రవి, కారోబార్ సురేష్, నాయకులు నారాయణరెడ్డి, పోరెడ్డి బుచ్చిరెడ్డి, యశ్వంతరెడ్డి, బబ్బుల వంశి, కనుకతార, పోషయ్య, మేడ్చల్ రమేష్, మాటూరి రాజశేఖర్, రాజు పాల్గొన్నారు.

వినోదం పొందేందుకే విహారయాత్ర

దేవరుప్పుల: మండలంలోని సింగరాజుపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థులు గురువారం విహార యాత్రకు తరలివెళ్లారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం అంబటి అంజయ్య మాట్లాడుతూ విద్యతోపాటు విజ్ఞానం, వినోదం పొందేందుకు విహార యాత్రను తలపెట్టామన్నారు. చరిత్రాత్మక కట్టడాల ఆవశ్యకత, నీటి పారుదల సౌకర్యాలు, శిల్పనైపుణ్యంతో పాటు విద్యార్థుల ఐకమత్యం, వంటి అంశాల సాధనే లక్ష్యంగా రామప్ప, లక్నవరం, ఖిలా వరంగల్, వేయిస్తంబాల గుడి, భద్రకాళి దేవాలయం, మినీ జూపార్కులను సందర్శించామన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు చైతన్య, ఆయా సోమలక్ష్మి ఉన్నారు.

క్విజ్ పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

జఫర్‌గఢ్: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థులు పాల్సన్ రాజ్, నక్క సాంబరాజు, పెంతల అనిల్ హనుమకొండలో జరిగిన జిల్లా స్థాయి క్విజ్ పోటీల్లో ప్రతిభకనబరిచి మూడోస్థానం సాధించినట్లు కళాశాల అధ్యాపకుడు ప్రమోద్‌కుమార్ గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ప్రతిభను చాటిన విద్యార్థులను ప్రిన్సిపాల్ ప్రమోద్‌కుమార్‌తో పాటు అధ్యాపకులు, తోటి విద్యార్థులు అభినందించారు.

గోదావరిలో విగ్రహాల నిమజ్జనం



బచ్చన్నపేట: మండలంలోని నారాయణపురం గ్రామంలో పాత ఆలయంలోని విగ్రహాలను కాళేశ్వరంలోని గోదావరి పుణ్యనదిలో నిమజ్జనం చేసినట్లు మాజీ సర్పంచ్ మాసపేట రవీందర్‌రెడ్డి తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ గ్రామంలో పాత శ్రీరామ, శివాలయం స్థానంలో నూతన ఆలయాన్ని గ్రామస్తుల సహకారంతో నిర్మించి కొత్త విగ్రహాలను ప్రతిష్ఠించి పూజలు నిర్వహించినట్లు తెలిపారు. ఆలయంలోని పాత విగ్రహాలను వేరే ప్రదేశంలో పడవేయకుండా కాళేశ్వరంలోని గోదావరి పుణ్యనదిలో వేశామన్నారు. అలాగే భద్రాచలంలో కూడా మరికొన్ని విగ్రహాలను వేయనున్నట్లు తెలిపారు.

'పది'లో ఉత్తమ ఫలితాలు సాధించాలి

చిల్పూరు: రానున్న పదో తరగతి పరీక్షల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని స్టేషన్‌ఘన్‌పూర్ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు అంబటి కిషన్‌రాజు అన్నారు. మండలంలోని రాజవరం ఉన్నత పాఠశాలలో గురువారం లయన్ పుట్ట హరికిషన్ ఆధ్వర్యంలో టెన్త్ విద్యార్థులకు ఆల్‌ఇన్‌వన్ బుక్స్ పంపిణీ చేశారు. ఆమంచ మధుసూదన్, ఎంఈఓ దాసరి గోవర్ధన్, మాజీ సర్పంచ్ సూర్యనారాయణ, తిరుమల రెడ్డి, భాస్కర్ పాల్గొన్నారు.

సన్మానం

జనగామ రూరల్: జనగామ విద్యుత్ శాఖలో పనిచేస్తున్న మాచర్ల కుమారస్వామికి అసిస్టెంట్ లైన్‌మన్‌గా పదోన్నతలి లభించడంతో గురువారం పట్టణంలోని బాణాపురం కాలనీవాసులు ఆయనను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో వసంత, ప్రభాకర్, సంపత్ పాల్గొన్నారు.

ఉత్తరద్వార దర్శనానికి ఏర్పాట్లు

లింగాలఘణపురం: మండలంలోని నవాబుపేట కోదండరామస్వామి ఆలయంలో ఉత్తరద్వార దర్శనానికి ఏర్పాట్లు చేశారు. ఈ నెల 10న వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా ఆలయాల్లో ఉత్తర ద్వార దర్శనానికి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించారు.

విద్యుత్ వెలుగుల్లో ఆలయాలు

చిల్పూరు: ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా నేడు(శుక్రవారం) వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకుని ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించారు. ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం వరకు భక్తులకు ఉత్తర ద్వార దర్శనం కోసం అన్ని ఏర్పాట్లను పూర్తి చేసినట్లు ఆలయ ఈఓ లక్ష్మీప్రసన్న, చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు తెలిపారు.

చైనా మాంజా విక్రయిస్తే చర్యలు

జనగామ రూరల్: చైనా మాంజాను విక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ దామోదర్‌రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పక్షులకు, వాహనదారులకు, రోడ్డుపై వెళ్తున్న ప్రజలకు హాని కలిగించే ప్రభుత్వ నిషేధిత చైనా మాంజాను ఎవరైనా పతంగులు ఎగురవేయుటకు వినియోగించినా అమ్మినా చర్యలు తప్పవన్నారు.

డ్రంకెన్ డ్రైవ్‌లో ఒకరికి జైలు

రఘునాథపల్లి: మద్యం తాగి వాహనం నడిపిన ఓ వ్యక్తికి గురువారం జనగామ కోర్టు సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ వెంకట్రాంనర్సయ్య ఒక రోజు జైలు శిక్షతో పాటు జరిమానా విధించినట్లు ఎస్సై దూదిమెట్ల నరేశ్ తెలిపారు. ఈ నెల 3న మండల కేంద్రంలో అశ్వరావుపల్లి గ్రామానికి చెందిన దండిగా సంపత్ డ్రంకెన్ డ్రైవ్‌లో పట్టుబడ్డాడు. ఈ మేరకు కోర్టు కానిస్టేబుల్ టి సాయికృష్ణ గురువారం సంపత్‌ను కోర్టులో ప్రవేశ పెట్టగా జడ్జి ఒక రోజు జైలు శిక్షతో పాటు, రూ 500 జరిమానా విధించారు. మద్యం తాగి వాహనాలు నడిపితే చర్యలు తీవ్రంగా ఉంటాయని ఎస్సై హెచ్చరించారు.